స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/1985



# ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

జీలుగుమిల్లి స్వర్ణ సాగరం

జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హాజరై జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశానికి గొప్ప సేవలు అందించిన మహనీయుడు అని అన్నారు. స్వాతంత్ర్య సమర కాలం నుంచి దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.సమాన హక్కులు, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని, ఆయన చూపిన మార్గం నేటి నాయకులకు ఆదర్శమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ రాజకీయాలలోనూ, పరిపాలనలోనూ ఆయన తన ప్రత్యేక



ముద్ర వేసిన గొప్ప నాయకుడని తెలిపారు.జగజ్జీవన్ రామ్ వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని, ఆయన దూరదృష్టి వల్లే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దిశగా పేదల సంక్షేమం, సామాజిక సమానత్వం లక్ష్యంగా పలు పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. సమాజంలో ప్రతి వర్గం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, అందుకు జగజ్జీవన్ రామ్ గారి ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందాలని, విద్య, క్రమశిక్షణ, సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలు పొందేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కలపాల రాము, ఉపాధ్యక్షుడు అల్లే సూర్యప్రకాశ్, కార్యదర్శి కలపాల నరేష్, జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షుడు ఆదూరి రాంబాబు, ఉపాధ్యక్షుడు అల్లే సూరి, కార్యదర్శి జాల రాజు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు తమ్మన సాంబశివరావు, కుమ్మరపల్లి ప్రకాశం, దాసరి కన్నయ్య, దాసరి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.సంఘ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం గౌరవభరిత వాతావరణంలో జరిగింది.

# “సాహితీ సాంస్కృతిక సంస్థలను ప్రతి ఒక్కరూ “ఆదరించాలి”

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 5

సాహితీ సాంస్కృతిక సంస్థలను ప్రతి ఒక్కరూ ఆదరించాలని డాక్టర్ కొండూరు హరి నారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అన్నారు. ఆదివారం నెల్లూరు టౌన్ హాల్ స్టేజీపై జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తనకు పురస్కారం అందించినందుకు ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఎంతో కాలం నుంచి సాహితి సంస్కృతిక సంస్థలకు చాతనైన సహాయం అందిస్తున్నానని వారు సమాజంలోని ప్రముఖులను గౌరవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తనకు పురస్కారం అందిన సందర్భంగా పాత నెల్లూరు జిల్లాలోని సాహితీ సంస్కృతిక సంస్థల నిర్వాహకులను సత్కరించాలని మే 31న టౌన్ హాల్లో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.




1911 జూన్ ఒకటో తేదీన మద్రాస్ ప్రెసిడెంట్ లో ఉన్న చంగల్పట్టు

నుంచి నెల్లూరును విడదీసి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2008 జూన్ 1 ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరును శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గా మార్చడం జరిగిందన్నారు. నెల్లూరు చరిత్ర విశేషాలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాహితీ సంస్కృతిక సంస్థల అధ్యక్ష కార్యదర్శులు తమ పేర్లు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, చిరునామా రిజిస్ట్రేషన్ అయితే అందుకు సంబంధించిన సమాచారం, ఎంత కాలం నుంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివరాలు, ఫోన్ నెంబరు అలహరి వెంకటేష్ వాట్సాప్ కు ఏప్రిల్ 20వ తేదీ లోపల పంపాలి . ఫోన్ నెంబర్ 8618325086 కు పంపాలి. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్, ప్రముఖ డైరెక్టర్ నటుడు సింగంశెట్టి మురళీమోహన్, ఎండి నగ్మా, అలహరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన

### మద్దిపాటి వెంకటరాజు

ద్వారకాతిరుమల స్వర్ణ సాగరం



ద్వారకాతిరుమల మండలం మలసానిగుంట గ్రామంలో మహానీయుడు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, పూలమాల వేసి ఆయన జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించాను.సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో నడవడం మనందరి బాధ్యత.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఆయన విలువలను కొనసాగిస్తూ సమాజ అభివృద్ధికి కట్టుబడి ముందుకు సాగుదాం

## అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగజ్జీవన్ రామ్

దేవరపల్లి స్వర్ణ సాగరం



దేవరపల్లి మండలం కురుకూరు గ్రామంలో మహానాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు,సమాజంలో అణగారిన వర్గా ల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలు, ఆలోచనలు నేటికీ మనకు మార్గదర్శకం,ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, యువతతో కలిసి ఆయన స్ఫూర్తిదాయక జీవితం గురించి పంచుకోవడం ఆనందంగా ఉంది,సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గంలో మనమంతా ముందుకు సాగుదాం అని మద్దిపాటి వెంకటరాజు అన్నారు.

## గాంధీజీ ఆశ్రమంలోజగజీవన్ రామ్ జన్మదిన వేడుకలు

ఇందుకూరుపేట స్వర్ణసాగరం ఏప్రిల్ 5మండలంలోని





పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల. మంజుల బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మాల వేసి అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మహాత్మా గాంధీ విగ్రహానికి మరియు పోనక. కనకమ్మ విగ్రహానికి గ్రామస్తులు ప్రసాద్ తదితరులు ఖాదీ వస్త్రము మరియు నూలు మాల సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు గంపల. మంజుల మాట్లాడుతూ బాబూజీగా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ జాతీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు, అణగారిన వర్గాల ఆశాదీపం, విశిష్ట పార్లమెంటేరియన్, నిజమైన ప్రజాస్వామ్యవాది, విశిష్ట కేంద్ర మంత్రి, సమర్థ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడైన మహోన్నత వ్యక్తి అని తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో నోట్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ

## సుదీర్ఘ పార్లమెంటేరియన్ బాబు జగజీవన్ రామ్ జయంతి సభలోసామాజిక సమరసత నేతలు

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 5




దేశంలో ఎక్కువకాలం పార్లమెంట్ సభ్యునిగా కొనసాగినటువంటి మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని నెల్లూరు జిల్లా సామాజిక సమరసత వేదిక ప్రధాన కార్యదర్శి గోళ్ళ కేశవులు పేర్కొన్నారు ఈరోజు వేదయపాలెం కూడలిలోని బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ దేశ ఉపప్రధానిగా వివిధ శాఖల మంత్రిగా తన రాజకీయ చతురతతో తన ప్రావీణ్యాన్ని సంతరించుకుని ఎక్కువ కాలం పార్లమెంటు సభ్యునిగా కొనసాగిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రావు అని పేర్కొన్నారు పార్లమెంట్లో బడుగు బలహీన వర్గాల కోసం వారి యొక్క అభివృద్ధికి అభ్యున్నతికి ఎనలేని సేవ చేసినారు ఆ మహనీయుని స్మరించుకోవడం ఈ దేశ పౌరుల బాధ్యత అని తెలియజేసినారు. పై కార్యక్రమంలో మోవిడి శ్రీనివాసులు, జయప్రకాష్, కృష్ణమూర్తి, రాజేంద్ర, సతీష్,శీనమ్మ అపస్ ఉపాధ్యాయులు, ఎంఈఓ మురళి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్ష నిర్మూలన లో బాబుజి పాత్ర కీలకం 119 జయంతి సభలో

### వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి

నెల్లూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 5

కుల వివక్షత నిర్మూలనలో మాజీ ప్రధాని బాబు జగజీవన్ రామ్ పాత్ర కీలకమని నెల్లూరు ఉమ్మడి





జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణిగోవర్ధన రెడ్డి పేర్కొన్నారుఆదివారం ఆ మహనీయుని119 జయంతి సభలోసూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో కలిసిబాబు జగజ్జివన్ రామ్చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారుఈ సందర్భంగా మాట్లాడుతూకేంద్ర వ్యవసాయమంత్రిగాహరిత విప్లవానికి నాంది పలికినట్లు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమన్నారుఆయన అడుగుజాడల్లో ముందుకు పోవడం నిజమైన నివాళి అని అన్నారు

## గణపతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

### గణపతి యువజన సేవా సంఘం

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం



ఆలయ కమిటీ చైర్మన్ మట్టా సూరిచంద్రం ఆధ్వర్యంలో స్థానిక గణపతి ఆలయం దగ్గర మజ్జిగ చలివేంద్రం ప్రారంభం,ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ ప్రారంభోత్సవం చేశారు,ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, బలుసు నాగేశ్వరావు,శ్రీ విలియం హోం గణపతిరామ టైలర్స్ సేవా సంఘం ప్రెసిడెంట్ తాడిగడప ఆంజనేయరాజు, అధ్యక్షులు వెంకటరమణ కర్రీ శ్రీనివాసరావు, లక్ష్మీ టైలర్, శంకు కృష్ణ డిస్కో టైలర్, గంగోత్రి టైలర్, స్వామి టైలర్, రాచూరి మదన్, రంగా, తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నియోజకవర్గ బడ్జెట్ పై చర్చించడం రాష్ట్రంలోనే వినూత్న విధానం

### శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్

చింతలపూడి స్వర్ణ సాగరం




చింతలపూడి నియోజవర్గానికి కేటాయించిన బడ్జెట్ పై స్థానిక శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ నియోజకవర్గంలోని కూటమి నాయకులతో చర్చించారు ప్రభుత్వం మండలాల వారీగా ఇచ్చిన కేటాయింపులకు అనుగుణంగా ముందుగానే ప్రణాళికలు రూపొందించుకొని పూర్తిస్థాయిలో సద్వినియోగం జరిగేలా సమన్వయంతో పనిచేయాలని రోషన్ కుమార్ సూచించారు నియోజవర్గంలో రహదారుల అభివృద్ధికి ఎక్కువ మొత్తంలో ప్రభుత్వం కేటాయించిందని రాబోయే కాలంలో అర్హదారులన్నీ అభివృద్ధి చేయగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు వ్యవసాయ ఉద్యానవన పంటల కు సంబంధించిన అన్ని విషయాలపై సమగ్రంగా చర్చించి విధివిధానాల రూపొందించుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉంది అన్నారు.కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, టిడిపి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రావూరి కృష్ణారావు, బిజెపి రాష్ట్ర మోర్చా నాయకులు రే అంకుల్ చక్రధర్ రావు, మైనార్టీ నాయకులు ముస్తఫా, సూర్య శ్రీనివాసరావు, గరిమెళ్ళ చలపతిరావు, గంధం ఏసు పాదం, రాజారత్నం మోరంపూడి మల్లికార్జునరావు తదితరులు పాల్గొని చర్చించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి నిర్వహించిన వీఆర్వో అసోసియేషన్

రేణిగుంట స్వర్ణ సాగరం ఏప్రిల్ 05



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి సందర్భంగా తిరుపతి అర్బన్ తహసిల్దార్ ఆఫీస్ నందు వీఆర్వో అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి చంగల్ రాయలు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సురేష్ బాబు, డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ. మండల సర్వేయర్. ఆర్ ఎస్ డి టి వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి దాతృత్వంతో చలివేంద్రం ఏర్పాటు

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 5



కోట మండలం తిన్నెలపూడి గ్రామపంచా యతీలో ఆదివారం టిడిపి నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి దాతృత్వంతో త్రాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గండవరం సుష్మా రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఇప్పటికే ఎం డ ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయని ప్రజల దాహార్తి తీర్చడం కోసమే చలివేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతు ఒడడంతో వయసు పెరిగిన పెద్దవాళ్ళు,చిన్న పిల్లలు ఎక్కువగా ఇంట్లోనే ఉండాలని ఎండ తీవ్రతను,వడదెబ్బలను తప్పించుకోవడానికి చల్లని పానీయాలు సేవించడం,మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ప్రజలకు ఆమె సూచనలు ఇచ్చారు.గ్రామంలో ఎ వరికీ ఏ ఆపద వచ్చిన సమస్యలు ఉన్న గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ స హాయ సహకారాలతో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చే స్తానని తెలిపారు.అదేవిధంగా గ్రామంలోని ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేనున్నాను అని భ రోసా ఇచ్చే నాయకురాలు గండవరం సుష్మా రెడ్డి అని తండ్రికి తగ్గ తనయిగా పేరు తె చ్చుకుంటూ,అనేక అభివృద్ధి పనులు గ్రామంలో చేసిందని,ఈ సందర్భంగా తిన్నెలపూడి గ్రామ ప్రజలు సుష్మా రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No: APTEL/2020/15905



# అక్కసముద్రంలో విషాదం -కానిస్టేబుల్ వేధింపులతో నాగరాజు ఆత్మహత్య

స్వర్ణ సగరం( దక్కిలి. 5)

తిరుపతి జిల్లా బాలయ్యపల్లి మండలం అక్కసముద్రం గ్రామంలో తమ్మిశెట్టి నాగరాజు అనే యువకుడు తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా కలకలం రేపింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, నాగరాజు అదే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ తమ్మిశెట్టి శివప్రసాద్ వద్ద రూ.50 వేల అప్పు తీసుకున్నాడు. ఆ మొత్తాన్ని సకాలంలో చెల్లించలేకపోవడంతో శివప్రసాద్ అతనిపై దురుసుగా ప్రవర్తించి, దూషిస్తూ శారీరకంగా దాడి చేసినట్లు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనతో మానసికంగా కుంగిపోయిన నాగరాజు ఇంటికి వెళ్లి తన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని వివరించాడు. అనంతరం తల్లి



సీతమ్మ శివప్రసా ద్‌ను ప్రశ్నించేందుకు వెళ్లిన సమయంలో, నాగరాజు ఇంట్లోనే ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. తలుపులు బద్దలు కొట్టి చూడగా అతను ఉరివేసుకొని ఉరేసుకున్న నాగరాజును తను బైక్‌పై ఈడ్చు కెళ్లి గాయపరిచినట్లు నాగరాజు



చేసింది.ఈ ఘటనపై పోలీసులు స్పందిస్తూ, కానిస్టేబుల్ శివప్రసాద్‌పై నాన్-బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని, త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆగ్ర హం వ్యక్తం చేస్తూ, నాగరాజు మరణానికి కారణమైన కానిస్టేబుల్ శివప్రసాద్ ఫై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## బీబీజాన్ కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం

కోట స్వర్ణసాగరం ఏప్రిల్ 5



కోట నేతాజీ వీధిలో మృతి చెందిన బీబీజాన్ కుటుంబానికి మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ వ్యవస్థాపకులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి,ట్రస్టు సభ్యుల చేతుల మీదుగా 5000 ఆర్థిక సహాయం చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మద్దాలి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ 2026 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నుండి తన నేతృత్వంలో ట్రస్ట్ ప్రారం భించడం జరిగిందని ఈ ట్రస్ట్ ద్వారా ప్రస్తుతానికి కోట పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల్లో వ్యక్తి చనిపోతే 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపా రు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టే పరిధిని విస్తరిస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు తూపిలి రాధా కృష్ణారెడ్డి,మర్రి పోలయ్య,మర్రి అనీల్,తిరు వీధుల నాగార్జున,సందూరు రాజేష్,దమ్మాయి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ ఉత్సవ విగ్రహం ఊరేగింపు

మొలకపోలేరమ్మ ఉత్సవ విగ్రహం గ్రామోత్సవం.

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం





కృష్ణపట్నం గ్రామ దేవత మొలక పోలేరమ్మ ఉత్సవ విగ్రహాన్ని జాతర మహోత్సవంలో భాగంగా తొలి రోజు ఆదివారం విశేష పుష్పలంకరణ మధ్య గ్రామంలోని అన్ని వీధుల్లో గ్రామోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలుతో ఆలయం వద్ద నుండి పోలేరమ్మ గ్రామంలోకి ప్రవేశించారు. భక్తులు నైవేద్యాలు ఇచ్చారు. మొక్కులు తీర్చుకున్న అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులతో పాటు భక్తులు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## బ్రహ్మదేవం సెంటర్‌లో రోడ్డు ప్రమాదం

ముత్తుకూరు.. స్వర్ణ సాగరం



మండలం లోని బ్రహ్మదేవం సెంటర్ సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్థంభం తో పాటు అటుగా వెళుతున్న బైక్ ను డీ కొనగా ఈ ప్రమాదంలో రోడ్డు కి అడ్డంగా పడిపోయిన విద్యుత్ తీగలు రాకపోకలకు అంతరాయం కలిగించాయి. బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని, పడిపోయిన తీగలను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించే పనులు ప్రారంభించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## “కొమరిక పంచాయతీ” “ఆత్మీయ సమావేశం”

ఇందుకూరుపేట స్వర్ణ సాగరం ఏప్రిల్ 5





మండలంలోని కొమరిక గ్రామ పంచాయతీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఉప సర్పంచ్ కొండవీటి సురేంద్ర తో పాటు గ్రామ వార్డు సభ్యులను సత్కరించారు. ముఖ్య అతిథిగా మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి పాల్గొని ఐదు సంవత్సరాల పదవీకాలంలో చేసిన సేవలను కొనియాడారు గూడూరు శివకుమార్ రెడ్డి నాయకత్వంలో గ్రామపంచాయతీ పాలన సాగించడాన్ని అభినందించారు వార్డు సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శివకుమార్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు అళహరినారాయణ స్వామిప్రధాన కార్యదర్శి కాషా రామ్మోహన్ అధ్యక్షులు మల్లికార్జున కార్యదర్శి బండ్ల జనార్ధన్ మరియు అనుబంధ సంస్థ విభాగాలు సభ్యులు పాల్గొన్నారు

## గణపతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో మంచినీరు మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

గణపతి యువజన సేవా సంఘం

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం



ఆలయ కమిటీ చైర్మన్ మట్టా సూరిచంద్రం ఆధ్వర్యంలో స్థానిక గణపతి ఆలయం దగ్గర మజ్జిగ చలివేంద్రం ప్రారంభం,ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్ ప్రారంభోత్సవం చేశారు,ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండు, బలుసు నాగేశ్వరావు,శ్రీ విలియం హోం గణపతిరామ టైలర్స్ సేవా సంఘం ప్రెసిడెంట్ తాడిగడప ఆంజనేయరాజు, అధ్యక్షులు వెంకటరమణ కర్రీ శ్రీనివాసరావు, లక్ష్మీ టైలర్, శంకు కృష్ణ డిస్కో టైలర్, గంగోత్రి టైలర్, స్వామి టైలర్, రాచూరి మదన్, రంగా, తదితరులు పాల్గొన్నారు.

## “బడుగుల ఆశాజ్యోతి “”జగ్జీవన్ రామ్”

బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం ఏప్రిల్ 5



అట్టడుగు, అణగారిన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం సర్వస్వం త్యాగం చేసిన మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ పేద ప్రజల హృదయాలలో చెరగని స్థానం సంపాదించారని సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్ అన్నారు. ఆదివారం పెద్దూరు గోపాలకృష్ణయ్య పాఠశాలలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, సంస్కరణలు, వ్యవసాయ రంగంలో సంక్షోభం, రక్షణ రంగంలో ఎదుర్కొన్న ఎన్నో సవాళ్ళను పరిష్కరించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో అష్ట శాఖలు నిర్వహించిన మంత్రిగా, పరిపాలనాదక్షుడుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. నిరాడంబర వ్యక్తిత్వం, విశాల దృక్పథం, చురుకైన ఆలోచనలతో భారతదేశాన్ని మహోన్నత శక్తిగా మలిచారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రమణయ్య, అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి గండికోట సుధీర్ కుమార్, పారిశుధ్య కార్మికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు ని అందజేసిన కూటమి నాయకులు

గవరవరం స్వర్ణసాగరం



కొయ్యలగూడెం మండలం గవరవరం వాస్తవ్యులు నరాల సత్యనారాయణ కి సీఎంఆర్ఎఫ్ చెక్కు ని అందజేసిన జనసేన మండల అధ్యక్షులు తోట రవి,మాజీ సర్పంచ్, జనసేన నాయకులు నరసింహారాజు, జనసేన గ్రామ అధ్యక్షులు చుక్కల శోభన్ బాబు, టిడిపి అధ్యక్షులు యాగంటి హరిబాబు,మండల ఉపాధ్యక్షులు అల్లం సత్తిరాజు, గరపాటి నర్సయ్య, ఆమెరిశెట్టి దిలీప్, నారాయణ,జనసేన నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## “హనుమాన్” శోభాయాత్రలో “కోడూరు” మహిళలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఏప్రిల్ 5





నెల్లూరులో ఆదివారం హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జైశ్రీరామ్ నినాదాలతో నిర్వహించిన బైక్ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకర్షించింది. విశ్వహిందూ పరిషత్ ఇతర ఆధ్యాత్మిక సంస్థలు రాష్ట్రీయ స్వయంసేవక్ సేవికాసమితి ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు సుదూర ప్రాంతాల నుంచి విచ్చేశారు. మండలంలోని కోడూరు గ్రామం నుంచి వల్లూరు లక్ష్మి మదన్మోహన్ వల్లూరు రాజేశ్వరి శశి కుమార్ దంపతులు ఉత్సాహంగా బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు

## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకం

గోపాలపురం స్వర్ణ సాగరం



గోపాలపురం మండలం వేళ్ళచింతలగూడెం గ్రామంలో మహోనీయుడు బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, గ్రామ ప్రజలతో కలిసి జయంతి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే , సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తుచేసి, ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు,యువత అందరూ కూడా బాబు జగజ్జీవన్ రామ్ ని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదువుకుని, ఉన్నత స్థానాలకు చేరుకొని సమాజానికి సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## దళితుల దిక్సూచి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా,

### ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాళంగి గ్రామంలో నివాళులు

### -- భారతరత్నకు బలమైన డిమాండ్,

స్వర్ణసాగరం -కే వి బి పురం



తిరుపతి జిల్లా కెవిబిపురం మండలం కాళంగి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దళితుల మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిపాక వాసుదేవరావు హాజరై, బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని, అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. పార్లమెంటరీ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేశారు.“ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు.1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని చంద్వార్‌లో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్ననాటి నుంచే ప్రతిభ కనబరిచారు. విద్యాభ్యాసంలో ప్రతిభ చాటుతూ ఉన్నత విద్యను పూర్తిచేసి, సామాజిక సమస్యలపై చైతన్యంతో ముందుకు వచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని దేశ స్వేచ్ఛ కోసం పోరాడారు.అనంతరం రాజకీయ రంగంలో ప్రవేశించి, కేంద్రంలో సుమారు మూడు దశాబ్దాల పాటు పలు కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. వ్యవసాయం, కార్మిక, రక్షణ వంటి కీలక రంగాల్లో ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ పురోగతికి దోహదపడ్డాయని ప్రసంగకులు గుర్తు చేశారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుడికి భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం “భారతరత్న”ను ప్రకటించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బలంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ సత్యవేడు నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మల్లారం వెంకట కృష్ణయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూరు మునేందర్ మాదిగ, మూగచింతల మోహన్ బాబు మాదిగ, గూడూరు రమణయ్య మాదిగ, మల్లారం శ్రీనివాసులు మాదిగ, యాసారం బుజ్జయ్య మాదిగ, ఎర్రమల్లి ఈశ్వరయ్య మాదిగ, యాసారం గురవయ్య మాదిగ, గూడూరు వెంకట కృష్ణయ్య మాదిగ, సూరిపాక ఆకాష్ మాదిగ, మల్లారం మహేష్ మాదిగతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## టైలర్ సంఘం ఉపాధ్యక్షుడు మణి మృతి -- కన్నీటి వీడ్కోలుతో ఘన అంతిమయాత్ర,

### సేవలకు సంఘం నివాళులు

### -- కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు, సానుభూతి వెల్లువ,

స్వర్ణసాగరం - తొట్టంబేడు,



శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన టైలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చెంజి సుబ్రహ్మణ్యం (మణి ) అకాల మరణం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే సంఘం సభ్యులు, పరిచయస్తులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.సంఘం అధ్యక్షుడు తొట్టంబేడు బాలయ్య ఆధ్వర్యంలో సభ్యులు సమకూరి మణి పార్థివ దేహానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ, మణి సంఘ అభివృద్ధి కోసం చేసిన కృషి, సేవలను స్మరించుకుని ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడారు.మణి ఎల్లప్పుడూ సభ్యుల సమస్యల పరిష్కారానికి ముందుండేవారని, సంఘం బలోపేతానికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన మరణం సంఘానికి తీరని లోటుగా మిగిలిందని భావోద్వేగంతో తెలిపారు.అనంతరం సంఘం తరఫున కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆర్థిక సహాయంగా మొత్తం ?10,116 నగదును అందజేశారు. ఈ సహాయం ద్వారా బాధలో ఉన్న కుటుంబానికి కొంత ఊరటనివ్వాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు.కన్నీటి వీడ్కోలు మధ్య మణి అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు, మిత్రులు, స్థానికులు పాల్గొని ఆయనకు తుదివీడ్కోలు పలికారు.మని సేవలు, ఆయన సాదాసీదా జీవనం, సహాయక స్వభావం స్థానికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని పలువురు పేర్కొన్నారు.

# నిద్రమత్తులో డ్రైవింగ్... లారీకి ఆర్టీసీ బస్సు ఢీ,

### డ్రైవర్‌తో పాటు ఐదుగురు ప్రయాణికులకు గాయాలు

### జామ్ జామ్ హోటల్ వద్ద ఘటన-- హైవేపై కలకలం,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,

శ్రీకాళహస్తి--నాయుడుపేట జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం స్థానికంగా ఆందోళన కలిగించింది. తిరుపతి నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, రోడ్డుకు ప్రక్కన ఆగి ఉన్న ఖాళీ లారీని ఢీకొట్టడంతో డ్రైవర్‌తో పాటు ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు.ఏప్రిల్ 4వ తేదీ రాత్రి సుమారు 9.10




గంటల సమయంలో జామ్ జామ్ హోటల్ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు (AP 26Z0382) అదుపుతప్పి, రోడ్డుపక్కన నిలిపి ఉంచిన లారీ (AP39UL2712)ను ఢీకొట్టింది.

ప్రమాదం తీవ్రతతో బస్సు ముందుభాగం, లారీ వెనుక భాగం గణనీయంగా దెబ్బతిన్నాయి. ఘటన సమయంలో బస్సులో మొత్తం 19 మంది ప్రయాణికులు ఉన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. కొంతమంది ప్రయాణికులను మరో ఆర్టీసీ బస్సులో నెల్లూరుకు తరలించారు. గాయపడిన వారందరినీ 108 అంబులెన్సుల ద్వారా శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.బస్సు డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రయాణికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే శ్రీకాళహస్తి హైవే మొబైల్ డ్యూటీ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, డిపో మేనేజర్ రేవతి, తొట్టంబేడు ఎస్సై బి. బాలకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.ఈ ఘటనతో కొంతసేపు హైవేపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# గర్జించే సింహం కంటే గాయపడ్డ సింహానికి రోషం ఎక్కువఅధికారులు జర జాగ్రత్త

### కలకాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందా...?

### మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి..

పెళ్లకూరు స్వర్ణసాగరం ఏప్రిల్ 5.

గర్జించే సింహం కంటే గాయపడ్డ సింహానికి రోషం ఎక్కువగా ఉంటుందని ప్రతీకారం తీర్చుకోవడంలో అది వెనుకడుగు వేయదని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కూడా కూటమి నాయకుల కుట్రలకు ప్రతీకారం పదిరెట్లు అదనంగా తిరిగి చెల్లిస్తారని మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన చిల్లకూరులోని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నివాసానికి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో కలిసి చేరుకున్నారు.తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గం, పెళ్లకూరు మండలం , చిల్లకూరు గ్రామంలో అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి, జైలుకు వెళ్లిన మాజీ నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి కు టుంబ సభ్యులను సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సం జీవయ్యతో కలిసి పరామర్శించారు. సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు పెళ్లకూరు మండల పరిషత్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి సతీమణి శ్రీదేవి, కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి, ధైర్యం చెప్పారు. అధికారుల తీరు, అక్రమ కేసులు, అరెస్టులపై కాకాని మ ండిపడ్డారు. అయితే తప్పు చేసిన అధికారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని గోవర్ధన్ రెడ్డి వెల్లడించారు. మాజీ శాసనసభ్యులు సంజీ వయ్య లాంటి మృదు స్వభావం కలిగిన నేతలపై తప్పుడు కేసులు పెట్టడం తగదని హితవు పలికారు.గర్జించే సింహం కంటే, గాయ పడ్డ సింహం ప్రమాద కరమని కాకాని హెచ్చరించారు. వైఎస్ఆర్ సీపీ వచ్చిన తర్వాత మాత్రం దెబ్బకు, దెబ్బ సిద్ధాంతం, ఎవరితోనూ సర్దుబాటు ధోరణిలో వెళ్లే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రతిపక్ష నేతలే లక్ష్య ంగా అక్రమ కేసులు బనాయిస్తోందని ఆరోపించారు. అక్రమ అరె స్టులు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటివన్నారు. కూటమి ప్ర భుత్వ అవినీతిని, అరాచకాలను ప్రశ్నించే వారిపై నాన్-బెం ఐలబుల్ కేసులు పెట్టి వేధింపులకు గురిచేయడం పరిపాటిగా మా రిందన్నారు. జైలుకు వెళ్లినా సత్యనారాయణ రెడ్డి, శేఖర్ రెడ్డి లా ంటి నాయకులు, వారి కుటుంబం సభ్యులు, అత్యంత ధైర్యంగా



ఉన్నట్లు పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను పరిశీలించడానికి వెళ్లిన వారిపై రివర్స్ కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు.మాజీ ఎమ్మెల్యే కిలివేటి సం జీవయ్య, సత్యనారాయణ రెడ్డి మరియు స్థానిక రైతులతో కలిసి ఇసుక రీచ్‌లను పరిశీలించగా, అక్కడ అనుమతి లేకుండానే మిషనరీ వాడుతున్నట్లు గుర్తించి ప్రశ్నించడం జరిగిందన్నారు.ప్రశ్నించినందుకు ప్రతీకారంగా, ఏడేళ్ల నుండి పదేళ్ల వరకు జైలు శిక్ష పడేలా కఠినమైన సెక్షన్లను కావాలనే ఈ కేసులో చేర్చి సత్యనారాయణ రెడ్డి ని అక్రమంగా ఆరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు విమర్శించారు.రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే సంజీవ య్య మీద లేనిపోని సెక్షన్లు పెట్టి అక్రమంగా అరెస్టు చేసేందుకు ప్రయత్నిస్తే,హైకోర్టును ఆశ్రయించి, అసలు నమోదు చేయకూ డని సెక్షన్ లు నమోదు చేశారని కోర్టుకు విన్నవించినట్లు తెలిపారు.మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య వంటి మృదు స్వభావిపై అక్రమ కేసులు పెట్టడం దురదృష్టకరం, ఆయన ఎప్పుడూ ఎవరి కీ హాని చేయలేదు. కూటమి ప్రభుత్వం ఎల్లకాలం అధికారంలో ఉండదు, తప్పు చేస్తున్న అధికారులు రేపు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీస్ యంత్రాంగం అధికార పార్టీ నాయకులకు తొత్తులుగా మారి అత్యుత్సాహం చూపుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఫిర్యాదులను పరిశీలించి చట్టప్రకారం సెక్షన్ లు,నమోదు చేసేవారు. కానీ ఇప్పుడు, ఏ సెక్షన్ పెడితే ఎక్కువ కాలం జైల్లో ఉంటాడో చూసి మరీ కేసులు బనాయిస్తున్నారు,ఇది మంచి పద్ధతి కాదన్నారు.కూటమి ప్రభుత్వం శాశ్వతం కాదు , పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి - అక్రమ అరెస్టులతో ప్రశ్నించే ప్రతిపక్ష గొంతును నొక్కలేరు పని సూచించారు. కూటమి ప్ర భుత్వ పెద్దల మాటలు నమ్మి, నిబంధనలకు విరుద్ధంగా వ్య వహరిస్తున్న అధికారుల చిట్టా సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వై యస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్న వారికి



'దెబ్బకు దెబ్బ' సిద్ధాంతం ద్వారానే సమాధానం చెబుతాం అన్నారు. ఈరోజు ఏ కుటుంబ సభ్యులైతే తమ వారు జైలుకు వెళ్లారని బాధపడుతున్నారో, రేపు అధికారులతో సహా కూటమి పార్టీ నాయకులు అంతకు పది రెట్లు ఇబ్బంది పడతారని హెచ్చరించారు. తప్పు చేసిన వారం దరూ జైలుకు వెళ్లడం ఖాయం అని స్పష్టం చేశారు.నెల్లూరు, ఒంగోలు, గుంటూరు ఉమ్మడి జిల్లాలలో ఒక చోట తప్పు చేసి మరో చోటికి బదిలీ అయి వెళ్లిపోతే తప్పించుకోవచ్చని కొంత మంది పోలీసు అధికారులు భావిస్తున్నారు, కానీ ఈసారి అది సాధ్యం కాదు- జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే, వైఎస్ఆర్ సీపీ నేతలను ఇబ్బంది పెట్టిన నాయకులు , ఎస్సై, సీఐ, డీఎస్పీ స్థాయి అధికారుల తోపాటు ఎస్పీ స్థాయి అధికారి అయినా సరే విచారించి తప్పు చేసినట్లు రుజువైతే వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగన్మోహ న్ రెడ్డి చెప్పిన విధంగా తప్పు చేసిన వారు సప్త సముద్రాల అవతల ఉన్నా, పదవీ విరమణ చేసినా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. తప్పుడు కేసులతో నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి, పీ.టీ వారెంట్లతో ఏళ్ల తరబడి జైళ్లలో ఉండేలా కుట్రలు చేస్తున్నారు. అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఉప్పెనలా ఎదురుదాడి చేస్తామే తప్ప, భయపడి వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉంది చట్టపరంగానే అన్ని అక్రమ కేసులను ఎదుర్కొంటామన్నా రు. వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లే దు , ప్రతి కార్యకర్తకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుం దన్నారు.రాభోయే ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలోకి రావడం, జగన్ మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయం అనీ జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ఈస్టర్ వేడుకలు

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 5





ఈస్టర్ పండుగ ప్రేమ విశ్వాసం నమ్మకం లాంటి పవిత్ర భావనలను పాదుగొలిపే పవి త్ర దినం. పాప ప్రక్షాళన కోసం క్రీస్తు చేసిన త్యాగం మనకు ఆదర్శం టీడీపీ సీనియర్ నాయకులు సోమ శేఖర్ నాయుడుఐరాల మ ండలం పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త జై కన్స్ట్రక్షన్ అది , నేత మోతుకురి సోమశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ.ఐరాల మండలం, పాతపాళ్యం పంచాయతీ, ఒంట్రి రివారిపల్లిలో ఉన్నటు వంటి మహిమ సువార్త ప్రార్థిన మందిరం నందు నేడు ఈస్టర్ పర్వదినం వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధ లతో ఆదివారం ఘనంగా జరిగాయి. క్రైస్తవులందరికీ ఈస్టర్ అత్యంత పవిత్రమైన, అద్భుతమైన పండు గ. ఇది ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై అర్పించిన త్యాగం తరువాత,మూడవ రోజున మరణాన్ని జయిం చి తిరిగి లేచిన మహత్తర ఘట్టం. ఈ పునరుజ్జీవనం క్రైస్తవ విశ్వాసానికి పునాది రాయి.ఇది అలుపె రగని నిరీక్షణకు,నూతన జీవితానికి,చీకటి తెరలను చీల్చుకుంటూ వచ్చే వెలుగు ప్రవాహానికి ప్రతీక. క్రైస్తవు లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని చర్చి లు భక్తులతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా పాస్టర్లు క్రీస్తు త్యాగ నిరతిని, ఆయన బోధించిన ప్రేమ, కరుణ సందేశాలను వివరించారు. ఈస్టర్ పర్వదిన సందర్భంగా మదిరంలోని విశ్వాసులకు పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త జై కన్స్ట్రక్షన్ అధినేత మోతుకురి సోమశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూ డా నిరుపేదలకు దుప్పట్లు, చీరలు పంచి పెట్టారు.

## ప్రాణాలతో పోరాడుతున్న కవల శిశువులు

### సహాయం కోసం తల్లిదండ్రుల ఆర్తనాదం,

### 27 వారాల్లోనే జననం... రోజుకు లక్షల్లో వైద్య ఖర్చులు

### -- దాతల సహాయం కోసం వేడుకుంటున్న కుటుంబం,

స్వర్ణసాగరం -తొట్టంబేడు,



తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం, రాంబట్లపల్లి గ్రామానికి చెందిన ప్రతాప్ కుటుంబం ప్రస్తుతం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది.ప్రతాప్ భార్యకు గర్భధారణ 7వ నెల (27 వారాలు)లోనే కవల పిల్లలు (ఒక ఆడ, ఒక మగ) జన్మించారు. పుట్టినప్పుడు బేబీ-1 బరువు 900 గ్రాములు, బేబీ-2 బరువు 800 గ్రాములు మాత్రమే ఉండటం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారింది.ప్రస్తుతం ఈ చిన్నారులు తిరుపతిలోని అంకురా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ల ప్రకారం, కనీసం రెండు నెలల పాటు ఇంక్యుబేటర్‌లో ప్రత్యేక వైద్యం అందితేనే వారి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని తెలిపారు.అయితే ఈ చికిత్స కోసం రోజుకు ?1 లక్ష నుంచి ?1.5 లక్షల వరకు ఖర్చవుతుండటం కుటుంబానికి భారంగా మారింది. సాధారణ కుటుంబానికి చెందిన ప్రతాప్ ఇప్పటికే తన వంతు ప్రయత్నం చేసినప్పటికీ, ఇకపై చికిత్స కొనసాగించడం కష్టంగా మారింది."ప్రతి క్షణం మా పిల్లల ప్రాణాల కోసం పోరాడుతున్నాం... మా కళ్ల ముందు వారు ఇలా బాధపడటం తట్టుకోలేకపోతున్నాం" అంటూ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు.దాతలు, సహృదయులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించి ఈ చిన్నారుల ప్రాణాలను కాపాడాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 78932 92721

## పొలం వద్ద ఘర్షణ పడిన కేసులో ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు

బంగారుపాలెంస్వర్ణసాగరం.ఏప్రిల్ 5



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం సంక్రాంతి పల్లె గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు అనే అన్నదమ్ములు వారి పొలం దగ్గర నీళ్ల కట్టుకునే విషయంలో వీరిద్దరికి గొడవ జరిగింది. ఈ గొడవలు ఈశ్వరమ్మ వయస్సు 42 సంవత్సరాలు, భర్త శ్రీనివాసులు, ఈమె మరిది సుబ్రహ్మణ్యం వీరి భార్య లక్ష్మి ఇద్దరు కొడవళ్లతో దాడి చేసుకోవడంతో ఈమెకు రక్త గాయాలు కలగడం జరిగింది. దీనిపై ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు, లక్ష్మి సుబ్రహ్మణ్యం పై కేసు నమోదు చేసినట్లు బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

## వైకాపా యువ నాయకుడు గజేంద్ర కుమారుని దేవరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్

బంగారుపాలెం.స్వర్ణసాగరం. ఏప్రిల్ 5



చిత్తూరు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మొగిలి గ్రామానికి చెందిన త్యాగ కుమారుడు బంగారుపాళ్యం మండల వైకాపా యువత అధ్యక్షులు గజేంద్ర కుమారుని దేవరులో పాల్గొని గజేంద్ర కుమారుని నాగ తేజ్ గజేంద్ర దంపతులను ఆశీర్వదించిన పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల యూత్ వింగ్ సెక్రెటరీ దేవా, మొదలపల్లి పంచాయతీ యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, గగన్,చరణ్,మోహన్ కుమార్ వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## స్వర్ణ రథం పై భక్తులకు దర్శనం ఇచ్చిన గణనాథులు

### కార్యక్రమంలో పాల్గొన్న ఐరాల మండలం జడ్పీటిసి సుచిత్ర నాయుడు

కాణిపాకం స్వర్ణ సాగరం ఏప్రిల్ 5



కాణిపాకం లో వైభవంగా స్వామివారి సంకటహ గణపతి వ్రతం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం నందు ఆదివారం ఆస్థాన మండపం లో వైభవంగా శ్రీ స్వామివారి సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, అనంతరం స్వర్ణ రథం పై భక్తులు దర్శనమించిన గణనాథుడు, ఈ కార్యక్రమంలో , ఆలయ ఈవో పెంచల కిషోర్,ఐరాల మండలం జడ్పీటిసి వి. సుచిత్ర కన్నయ్య నాయుడు, చిత్తూరు జడ్పీ పి ఆర్ ఐ ఏవో సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టు నియోజకవర్గం లో జనసేన పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం

### సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య

ఐరాల, స్వర్ణ సాగరం ఏప్రిల్ 5



ఐరాల మండలం,పూతలపట్టు నియోజకవర్గంలోని కాణిపాకం క్రాస్ వద్ద జనసేన పార్టీ ఐరాల మరియు తవణంపల్లి మండలాలకు సంబంధించిన ఆత్మీయ సమావేశం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య మాట్లాడుతూ, పార్టీని పంచాయతీ స్థాయి నుంచే బలోపేతం చేయాలని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. అలాగే ప్రముఖ పరిశ్రమదారుడు రఘు రామ్ చౌదరి మన పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆయన సేవలను పార్టీ అభివృద్ధికి వినియోగించుకోవాలని, ఇంకా కొత్త వ్యక్తులు పార్టీలో చేరాలని ఆకాంక్షించారు.రఘు రామ్ చౌదరి మాట్లాడుతూ, కార్యకర్తలకు 24/7 అందుబాటులో ఉంటూ గ్రామ గ్రామాన జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రిగా చూడాలన్నది తన కోరిక అని, అందుకు నియోజకవర్గం మరియు జిల్లా స్థాయిలో పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలను కలుపుకుని ముందుకు సాగుతానని చెప్పారు.ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం లోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైభవంగా సంకటహర గణపతి వ్రతం వ్రతంలో పాల్గొన్న భక్తులు

కాణిపాకం, స్వర్ణ సాగరం ఏప్రిల్ 5



వ్రతంలో పాల్గొన్న భక్తులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆస్థాన మండపం నందు ఆదివారం సంకటహర చతుర్థి సందర్భంగా వైభవంగా శ్రీ స్వామివారి సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, సాయ ంత్రం వరద మంత్రం స్వామి వారు స్వర్ణ రథం పై మాడవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమి చ్చారు భక్తులు స్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దే వస్థాన ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయు డు, రవి, అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.